ఆగస్టు, 2016
100 పేజీలు
₹30/- :: US $ 7

'రచన'కు 24.8 ఏళ్లు!

విలువలున్న పత్రిక - విలువైన పత్రిక

# రచన

## ఇంటింటి పత్రిక



లండన్ : 15-08-1997 :: టావీస్టాక్ స్క్వేర్‌లో గాంధి విగ్రహం ముందు
అఖండ సూత్రయజ్ఞం చేస్తున్న సోమయాజి డా॥ గూటాల కృష్ణమూర్తి

సంపుటి : 16
సంచిక : 5
ఆగస్టు : 2016

# రచన
ఇంటింటిపత్రిక

291

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: అఖండ సూత్రయజ్ఞ సోమయాజి డా॥ గూటాల కృష్ణమూర్తి (15-8-1997)

చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

'బహు స్మరణీయం'
పేజీలు : 96 - 98

## కథలు

కథాపీఠం కథ ... మాయ + లేడీ
- శ్రీరంగం శ్రీనివాసరావు 22

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ - 291 నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 40

## సీరియల్ రచనలు

హలో... లక్షణా! - వసుంధర 11
మనస్సాక్షి - బీనాదేవి 27
అనూహ్య పెళ్ళి - సలీం 47
సిగ్గుమాలినవాడు - క్రొవ్విడి లక్ష్మన్న 89

## డా॥ గూటాల

ప్రాచీన ఆంగ్ల సాహిత్య సేవాకర్మయోగి,
అసలు సిసలైన గాంధేయవాది డా॥ గూటాల 56
డా॥ గూటాలగారి విచిత్ర లేఖ (13-4-1999) 58
అంతర్జాతీయ ప్రింట్ మీడియా కథనాలు 59-67
డా॥ గూటాల స్వదస్తూరీలో ఇతర వివరాలు 68-69
'జుబ్బాలేని అబ్బాయి' సృష్టికర్త డా॥ గూటాల
- కాళీపట్నం రామారావు 69
ఆయన ఒక ఋషి - శ్రీరమణ 70
రమణీయ స్థావరం - డా॥ కె. వివేకానందమూర్తి 72
డా॥ గూటాలగారి మరో ఉత్తరం (25-9-1999) 73
క్వీన్ ఆఫ్ బొహీమియా (కథ) *(14 మైనస్ 12 పేజీలు)*
- డా॥ గూటాల కృష్ణమూర్తి 74-75
డా॥ గూటాలగారి ఉత్తరం -
బి. సుధాకరరెడ్డిగారికి (2-3-'99) 76
నేనెరిగిన 'గూటాల' - బసిరెడ్డి సుధాకరరెడ్డి 77
'కథానిలయం' ప్రారంభ సభలో డా॥ గూటాల... 79
'సొతంత్రం చిగురేసింది' ఆవిష్కరణోత్సవ (1985) సభలో
డా॥ గూటాల కృష్ణమూర్తిగారి ప్రసంగ భాగాలు 80
'కథానిలయం'కి డా॥ గూటాల అందజేసిన వివరాలు 86
టంగుటూరి సూర్యకుమారి - A Memorial Volume
పుస్తక తయారీ నేపథ్యం 88

వచ్చే సంచికలో ..........

**మనలో మనిషి : మట్టా వరహాలు శెట్టి**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**కొ**న్ని దశాబ్దాలపాటు మన దేశాన్నేలిన నెహ్రూ కుటుంబం 'గాంధి' పేరును స్వంతం చేసుకుని సామాన్య ప్రజలకు తాము గాంధి కుటుంబ వారసులుగా భ్రమ కల్పించడం వాస్తవ దూరం కాదు. అలాగే అభిమానంతో గాంధి పేరు పెట్టబడ్డ సామాన్య పౌరులు దేశంలో కొన్ని లక్షల మందో, మళ్లీ మాట్లాడితే కోట్ల మందో ఉన్నారు. కేవలం పేరును స్వంతం చేసుకోవడమేతప్ప వీరంతా మరే విధంగానూ గాంధీ ఆదర్శాలను ఆచరణలో పెట్టిన వారు కాదు.

మన దేశాన్ని కొన్ని శతాబ్దాల పాటు బానిసగా చేసుకున్న ఇంగ్లండ్‌లో మహాత్ముని విగ్రహం నెలకొల్పడానికి కారణం చారిత్రాత్మకమైనదే కావచ్చు... కానీ అందుకు వ్యాపార బంధాలు అంతఃసూత్రమన్నది నిర్వివాదాంశం.

1962 నుండీ లండన్‌లో స్థిరనివాసమేర్పరచుకున్న గూటాల కృష్ణమూర్తిగారు ప్రతీ ఆదివారం ఓ గంటసేపు తన రాట్నం మీద నూలు వడకటమే కాకుండా ఆగస్టు 15న, అక్టోబరు 2న, జనవరి 26న ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకూ గాంధిగారి విగ్రహం ముందు కూచుని అఖండ సూత్రయజ్ఞం చేశారు. గత ఏడాదిగా అనారోగ్యం కారణంగా విశాఖలో ఉండాల్సి రావడంతో ఆ సోమయాజి యజ్ఞానికి కొంత విరామం ఏర్పడక తప్పలేదు. ఇప్పుడిక శాశ్వత విరామమే!



(17-05-1929 :: 13-7-2016)

ఈ విషయమై గూటాలగారు ఎవరికీ విస్తృతంగా చెప్పిన దాఖలాలు లేవు. తాను నమ్మిన గాంధీ సిద్ధాంతాన్ని ఏ విధమైన ఆర్భాటాలూ లేకుండా ఆచరణలో పెట్టిన కర్మయోగి. ఆయన పేరు చివరన 'గాంధి' అని ఉండి ఉంటే ఆ పేరుకి నిజంగా సార్థకత లభించి ఉండేది.

బాపుగారు మనల్ని వీడిన ఆగస్టు నెలలోనే ఆయన ఆత్మీయ మిత్రుడు
డా॥ గూటాల కృష్ణమూర్తిగారికి 'రచన' నివాళి అర్పించాల్సిరావడం యాదృచ్ఛికం! — శాయి

**291**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# డా॥ గూటాల కృష్ణమూర్తి

విశాఖపట్టణము : 15-08-1985



(ఎడమ నుండి కుడికి)
భైరవయ్య : 'జ్యోతి' గాంధి : 'దేశీ' శివాజీరావు : డా॥ గూటాల కృష్ణమూర్తి
కాళీపట్నం రామారావు : చంద్ర : డి. వెంకట్రామయ్య

'సొతంత్రం చిగురేసింది' కథాసంపుటి ఆవిష్కరణోత్సవ సందర్భంలో...



# డా॥ గూటాల కృష్ణమూర్తి

శ్రీకాకుళం : 22-02-1997




'కథానిలయం' ప్రారంభోత్సవ సందర్భంలో...



# వెబ్ పేజీల కోసం ప్రత్యేక

## సంపాదకీయం

ఈ సంచికను 1-8-2016న

పోస్టు చేయడానికి వెళ్లినప్పుడు పోస్టలు వారు తిరస్కరించారు.

కారణం -

ఇందులో డా॥ గూటాల కృష్ణమూర్తిగారి నివాళిలో భాగంగా ఆయన

1999లో పంపిన కొన్ని అంతర్జాతీయ ప్రింట్ మీడియా ఆంగ్లంలో

ప్రచురించిన వ్యాసాలను యధాతధంగా ప్రచురించడం!

తెలుగు పత్రికలో ఆంగ్లం ఉండరాదన్నది వారు

కొత్తగా అమలు చేస్తున్న 'రూలు'ట!

ఆ కారణంగా కాపీ ఒక్కింటికి రు. 0-75 బదులుగా

రు. 9-00 చెల్లించాలని భీష్మించుక్కూర్చున్నారు.

చివరాఖరికి అలాగే చెల్లించి 2-8-2016న సింహభాగం

కాపీలు పోస్టు చేయడం జరిగింది.

మిగతా కాపీలను వారం పది రోజులలో విడతలవారీగా

పోస్టు చేయగలమని మనవి.

ఈ సంచిక కాపీలు ఆలస్యంగా అందే

అవకాశం ఉన్నదని గమనించగలరు.



# ప్రాచీన ఆంగ్ల సాహిత్య సేవాకర్మయోగి, అసలు సిసలైన గాంధేయవాది

# డా॥ గూటాల కృష్ణమూర్తి

(17-05-1929 :: 13-7-2016)

1980–1983 మధ్య కాలం(ఎప్పుడో సరిగా గుర్తుకు రావడంలేదు)లో మిత్రులు అత్తలూరి నరసింహారావుగారి ద్వారా డా॥ గూటాలగారితో పరిచయం ఏర్పడి నిరాటంకంగా సాగుతూ వచ్చింది. నాకన్నా పదిహేనేళ్లు పెద్దవారైనా, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వారైనా చాలా ఆత్మీయంగా, స్నేహపాత్రంగా ఉండేవారు.

ఆ రోజుల్లో విశాఖలో వారిల్లు ఆర్టిసి కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు ప్రక్క రోడ్డులో ఉండేది. అక్కడాయనను చాలాసార్లు కలసి కబుర్లు చెప్పుకోవడం జరిగింది. మొత్తం మీద అలా ఆయనతో గడిపిన సమయం కనీసపక్షం వంద గంటలకు మించి ఉంటుందనే అనుకుంటున్నాను. ఆయనతో పరిచయమైన తొలి కాలంలోనే మా కథాసంపుటి *'సొతంత్రం చిగురేసింది'* ఆవిష్కరణ, రచయితలతో ఇష్టాగోష్ఠి కార్యక్రమం 15–8–1985న తలపెట్టినప్పుడు ఆయన ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి రావడం చాలా గొప్పగా అన్పించింది.

అప్పుడాయన కుమార్తె చి॥ ఆశాజ్యోతి వివాహ సందర్భంగా ఇంగ్లండు నుంచి వచ్చి ఉన్నారు. 29–8–1985న జరిగిన ఆ వివాహానికి అతిరథమహారథులైన సాహితీవేత్తలెందరో వచ్చేరు. వారందరి సమూహ ముచ్చట్లే ముచ్చట్లు ... అదే పెద్ద ఆకర్షణ అయిందారోజు.

ఆ రోజుల్లో విశాఖలో ఏ సాహిత్య కార్యక్రమం జరిగినా ఫోటోలు తియ్యడమనేది నాకొక సరదా!

ఈ సందర్భంగా ఓ చిన్న పిట్ట కథ.

ఓ రోజు కారా మాస్టారితో పాటుగా రావిశాస్త్రిగారి దగ్గిర కెళ్లడం జరిగింది. మాస్టారు 'శాయిగారు' అంటూండగానే శాస్త్రిగారు 'మన ఫొటోగ్రాఫరు కదా' అన్నారు. 'కథలు రాస్తుంటా'రని మాస్టారు అనంగానే, 'ఆ... మొన్న ఉదయంలో కుక్క కథ... రాశారుగదా' అన్నారు శాస్త్రిగారు (ఆ కథలో కుక్క ఓ ప్రధాన పాత్ర). శాస్త్రిగారు అన్న ఆ రెండు మాటలూ సరదాగా అన్నవా, వ్యంగ్యంగా అన్నవా అన్నది ఇప్పటికీ యక్షప్రశ్నగానే మిగిలిపోయింది. ఎందుకంటే ఆయన వ్యంగ్య చతురత అలాంటిది మరి!

గూటాలవారింట పెళ్లికి మహామహులందరూ వస్తున్నారని తెలుసు కాబట్టి వారందర్నీ ఫొటోల్లో బంధించాలన్న తలంపు కలగడం సహజం! సమయానికి నా రోలీఫ్లెక్స్ కెమేరా హైదరాబాదులో ఉండిపోవడంతో అందుబాటులో ఉన్న డబ్బా కెమేరాతో ఆ రాత్రివేళ ఫోటోలు తీశాను. క్వాలిటీ అంత బాగోకపోయినా గూటాలవారి పెళ్లి పెద్దల్ని నలుగురికీ చూపించాలన్న దుగ్ధతో ముందు పేజీలలో ప్రచురించడం జరిగింది... వాటిల్లో రెండు ఫొటోల్లో మొత్తం ముగ్గురి పేర్లు ఎంత గింజుకున్నా గుర్తుకి రాలేదు. 'కథానిలయం' పెద్దల్ని సంప్రదించినా ఫలితం దక్కలేదు.

1999 ఏప్రిల్ నెలలో ఓ రోజు ఒక పెద్ద కవరు గూటాల వారి వద్ద నుంచి వచ్చింది. తీరా చూస్తే ఓ చిన్న ఉత్తరంతో పాటుగా వారి అసామాన్య ప్రతిభ గురించి అంతర్జాతీయ ప్రింట్ మీడియాలో ప్రచురింపబడిన విశేషాల కాపీలున్నాయి. ఇంకా మిత్రులు సుధాకరరెడ్డిగారికి రాసిన ఉత్తరం (2–3–99) కాపీ కూడా పంపారు. అందులో ఆయన కథ 'క్వీన్ ఆఫ్ బొహీమియా' ప్రచురణ గురించి తన ఆలోచనలను నేను కూడా తెలుసుకోవాలన్నది ఆయన ఉద్దేశ్యం అనుకుంటాను. ఆయన సూచన 'తుచ' పాటిస్తూ ఆ కవరును ఇన్నేళ్లుగా జాగ్రత్తచేసి ఉంచేను. దానిలోని విషయాలు ఈనాటి వరకూ ఎవరికీ ఎరుక లేదు!

వారి ఉత్తరంలో సూచించినట్లు వాటన్నింటి సారాంశాన్ని క్రోడీకరించి వ్యాసం రాయడమన్నది నాబోటి వాడికి అలవిమాలిన... చేతకాని పని. అందుకే వాటన్నింటినీ యధాతథంగా ప్రచురించడం జరిగింది.




*బాపుగారి నుంచి బొమ్మలు అందగానే వాటి కాపీలను గూటాలగారికి వారడిగినట్లుగా పంపడం జరిగింది. రెండు బొమ్మల్లోనూ ఈ బొమ్మలో కథాంశాన్ని చక్కగా బాపు ఆవిష్కరించారన్నది గూటాలగారి అభిప్రాయం!*

ఆ తర్వాతి కాలంలో చాలాసార్లు కలిసినా మా మధ్య ఆ ఉత్తరం ప్రస్తావన చోటుచేసుకోలేదెన్నడూ!

గాంధిగారి ప్రబోధం మేరకు జీవితాంతం చరఖా మీద నూలు వడకడాన్ని ఆచరణలో పెట్టిన ఆయన గాంధి పేరు పెట్టుకున్న వాళ్లకూ, నాయకవరేణ్యులకూ ఆదర్శప్రాయుడు.

టేకుతో చేయించి అతి పెద్ద చరఖా ఎయిర్‌పోర్ట్‌లో పర్యాటకులకు ఆకర్షణగా పెట్టినంతమాత్రాన గాంధిగారిని ఆకాశానికెత్తినట్లు కాదు గదా! గూటాలగారి సత్‌జీవితం అలాంటి వారికి కనువిప్పు కావాలి!

1991 మార్చిలో *'రచన'* ప్రారంభించాలనుకున్నప్పుడు బాపుగారిని కవర్ పేజీ కోరినప్పుడాయన సినిమా (పెళ్లి పుస్తకం అని గుర్తు) పనిలో తలమునకలుగా ఉండడంతో, అప్పుడే గూటాలగారి ఇంగ్లీషు పుస్తకానికి వేసిన *'భారత రచన'* బొమ్మ *'రచన'*కూ నప్పుతుందనీ, దాన్ని ఉపయోగించమనీ చెబుతూ, అడిగిన లోగోలూ, కథాచిత్రాలూ వేసి పంపేరు. వాటి కథాకమామీషూ మరోసారి.

గూటాల వారి ఆ ఇంగ్లీషు పుస్తకం –

EX LIBRIS
G.KRISHNAMURTI

ప్రచురణ అయిన దాఖలాలు నా దృష్టికి రాలేదు.

ఆ విధంగా గూటాలవారు *'రచన'* ప్రారంభ సంచికకు ఆ ముఖచిత్రం అందించడంలో పరోక్ష పాత్ర వహించేరు.

గూటాలగారికి మహామహులైన అనేకానేకమంది మిత్రులుండగా 13–4–1999 నాటి ఉత్తరం నాకే ఎందుకు రాశారన్నది ఎప్పటికీ జవాబులేని బేతాళ ప్రశ్నగా మిగిలిపోయి(తు)ంది.

డా|| గూటాల కృష్ణమూర్తిగారికి వ్యక్తిగతంగానూ, *'రచన'* తరఫునా, ఆయన మిత్రుల తరఫునా నివాళి సమర్పితం!

– శాయి

లండన్
13 April 1999

ప్రియమైన సాయి గారికి:

నమస్కారాలు.

అడుగుతున్న పత్రికల జిరాక్సు కాపీలు ఇందుతో పంపిస్తున్నాను. మిగతవి తొందర్లో కాపీలు తీయించి పంపిస్తాను.

పాటలతో పాటు ఇతర వివరాలు విడిగా కాగితం మీద రాసి ఇందులోనే పంపిస్తున్నాను.

ఈ వివరాలన్నీ అవసరమో, ఎంత అవసరమో నాకు తెలీదు. అయినా పంపిస్తున్నాను కారణం!

మున్ముందు ఎప్పుడో ఒకప్పుడు నా మీద ఒక వ్యాసం రాయాలనుకున్న అవసరం కలగవచ్చు. అప్పుడివి పనికొస్తాయి. అంత వరకూ వాటిని ఫైలులో ఉంచండి.

నా కథని ప్రచురిస్తున్న సందర్భంలో పరిచయ వాక్యాలు అవసరం కాదనే నా భావన. అటుపైన తమరి చిత్తం.

నా పద్నాలుగవ ఏట మొదటి కథ రాసినా ఇంతవరకూ దాదాపు ఇరవై కథలు తెలుగులో రాశాను. ఇంగ్లీషులో రెండు పత్రికల్లో ప్రచురించాను. నా లిస్టు ఇంతే - బహుస్వల్పం.

మాధురి మాన్యుల ఫోటోస్టాటు కాపీల కోసం ఎదురు చూస్తూ ప్రస్తుతానికి శెలవు తీసుకుంటా-

వందనాలతో
భవదీయుడు
గూటాల కృష్ణమూర్తి.



BROCKTON DAILY ENTERPRISE—FRIDAY, FEBRUARY 12, 1971 U.S.A.

**Edited By**
**Bettina Kyper**
*Society Editor*

# AREA ACTIVITIES

## BSC Art Gallery Houses Rare Works From Victorian Era

### Dr. Gutala Krishnamurti Brings Outstanding Literary Display to Bridgewater Campus

By DOROTHY KAVKA

The indefatigable efforts of Dr. Gutala Krishnamurti of Bridgewater State College have brought an outstanding literary honor to its campus. The most important and comprehensive exhibition of works by British writers ever assembled at the college, and indeed, at any college in New England for many decades is the present showing engineered by Dr. Krishnamurti in the second floor Art Gallery of the new Student Union.

On exhibit until Feb. 19, the display, snugly housed and attractively positioned in glass cases is so valuable a 24-hour-a-day guard has been posted to protect the rare manuscripts, first editions, drawings, prints, letters and presentation copies of noted British authors.

Many of the works are from private collections and institutions, and were procured by Dr. Krishnamurti after extensive research and correspondence with libraries at Yale, Notre Dame, Rutgers, Boston University, Brandeis and British sources. He made a special trip to England to bring back rare and prized volumes for the exhibition which has attracted scholars from as war away as California.

Among British writers who are represented are Ernest Dowson, Oscar Wilde, Max Beerbohm, Arthur Beardsley, Francis Thompson, G. W. Russell, W. B. Handley, John Davidson, William Watson, Edmund Gosse, Stephen Phillips, W. W. Jacobs, Joseph Conrad, H. G. Wells, William Butler. Yeats, W. Somerset Maugham, Bernard Shaw and others. There are many first editions included.

What makes this exhibition so interesting is the juxtapositioning of sketches, dry-point and lithographic likenesses of the authors on the walls above the cases containing their works, in addition to photographic likenesses of many of the writers. Printed quotes from the works of many are interspersed among the sketches along the walls, there being several by LeGallienne, Francis Thompson, William Watson, Lionel Johnson, T. S. Elliot, and John Davidson.

The inclusion of "Vanity Fair" cartoons (1892), lithographs by Charles Shannon, original copies of the "Yellow Book" (quarterly) for the years 1894-1897, and the Bruno "Chap Books" adds a colorful dimension to the exhibit.

The handsome original plaster model of the Francis Thompson bronze plaque (1959) from Boston College's Bapst Library adds sensitive interest to the display for those who admire his writing. Especially appealing are the lithographs of Joseph Conrad and Rabindranath Tahore, so well known to American audiences. Journalists will find the "Longman's (six-pence) Magazine" fascinating.

Unique because of its significance in the trial and imprisonment of Oscar Wilde, is the inclusion of Vol. 1, No. 1 of "The Chamelon," the periodical which created a scandalous uproar in the England of the time and the somewhat "risque" "Ballads of a Nun." More recent works include Stanley Weintraub's biography of Beardsley.

The manuscript of Walter Crane's "A Mouse's Tale," first editions of Stephen Phillips' "Ulysses," W. W. Jacobs' "Many Cargoes," Ernest Dowson's "The Pierrot of the Minute," Francis Thompson's "Hound of Heaven," etc., all contribute to make this exhibit an unprecedented and rewarding achievement for Bridgewater. That it is the first and last time such an accumulation of literary effort may be seen in this country is the opinion of scholars who have already seen it.

The exhibit opened Feb. 6 with representatives from area colleges and private collectors present. Guest speaker for the preview and press conference was Jerome H



*Dr. Gutala Krishnamurti, assistant professor in English at Bridgewater State College, displays two rare works from British writers of the 1890's. The periodical on the left entitled "The Chameleon" printed December 1894 is one of the original hundred. This periodical contributed to the trial and imprisonment of Oscar Wilde. On the right an inscribed copy of Wilde's poems to Alice Smithers, wife of his publisher, Leonard Smithers.*

Buckley, professor of English at Harvard, a specialist in Victorian literature. A native of Canada, Buckley received his doctorate from Harvard and is the author of several books on British literature. He currently is at work on a history of the English novel during the past 100 years. His subject was "New Elements in English Literature of the 1890's."

Visitors to the exhibit which is open daily except Sunday from 10 A. M. to 8 P. M. may consult a descriptive brochure printed as a guide under supervision of the exhibition committee. Chairman of this committee, Mrs. Virginia Joki, has co-ordinated the exhibition along with Dr. Barbara Chellis, Clifford Wood and others of the English Dept., along with head librarian Owen McGowan.

The foreword of this brochure, written by Dr. Harold G. Ridlon, director of the Division of Humanities at the college, and chairman of the English Dept., summarizes the temper of the turn-of-the-century literature on display which depicts so well "another old order undeniably dying and a new one painfully emerging."

Particularly competent in the literature of the period chosen for display, Dr. Krishnamurti is well known as a scholar in British literature and attended English universities. This is his second year at Bridgewater State College.

## 'జబ్బాలేని అబ్బాయి' సృష్టికర్త డా॥ గూటాల కృష్ణమూర్తి

శ్రీ గూటాల కృష్ణమూర్తిగారితో పరిచయం రెండు దశాబ్దాల క్రితం. నాకు గుర్తున్న వరకు రావిశాస్త్రిగారు, ఇతర మిత్రుల ద్వారా పరిచయం. విశాఖలో ఆశీలుమెట్టు దరిదాపుల్లో వారుండేవారు.

వారిని, వారి శ్రీమతిని వీలువెంట కలిసేవాడను.

కథానిలయం స్థాపించిన తరువాత ప్రారంభోత్సవానికి ఎవరిని పిలవాలి అనుకున్నప్పుడు మొట్టమొదటిగా తట్టిన పేరు శ్రీ గూటాల కృష్ణమూర్తిగారిదేనని నాకు లీలగా గుర్తు. జాతీయ అంతర్జాతీయ సాహిత్యంతో పరిచయం ఉన్న వ్యక్తిగా నాకు పరిచయం అవడం వల్ల ఆయన్ని సంప్రదించటం, ఆయన అంగీకరించటం జరిగాయి.

కథానిలయం ప్రారంభోత్సవంలో ఆయన ఒక మాట అన్నారు. నా ఎరుకలో సాహిత్యంలో ఒక ప్రక్రియ (కథ)కు ప్రత్యేకంగా ఒక గ్రంథాలయం స్థాపించటం అనేది ప్రపంచంలో మరెక్కడా జరిగినట్లు లేదు – అని అన్నట్లు జ్ఞాపకం.

నాకు జ్ఞాపకం ఉన్నంత వరకు ఆయన ఒక పెద్ద బైండు బుక్కులో ఒక నవల వ్రాసారు. దాని పేరు 'జబ్బా లేని అబ్బాయి' అనుకుంటాను. వ్రాత ప్రతిని నాకిచ్చి చదవ మన్నారు. చదివాను. అది చాలా కాలం క్రితం. నాకు గుర్తున్న వరకు ఆ నవలలో ఒక కుర్రాడు ప్రధాన పాత్ర. మిగిలిన పాత్రలు మానవ పాత్రలు కావని జ్ఞాపకం. అదొక విలక్షణమైన నవల. రోజుకి ఏడెనిమిది గంటలు చదివే నాకు అలాంటి నవల ఆనాటికే కాదు, ఈనాటికీ తారసపడ లేదు.

అది అచ్చు అయ్యిందో లేదో నాకు తెలియలేదు. అసలు ప్రతి లేకపోతే దాని జెరాక్స్ కాపీ సంపాదించి కథా నిలయంలో ఉంచాలని ప్రయత్నం చేసాను. సానుకూల పడలేదు.

ఆయన లేని లోటు తెలుగు జాతి దురదృష్టం.

– కాళీపట్నం రామారావు

(శ్రీకాకుళం : 17-07-2016)

## రచనాభిమానులకు

'రచన' - 2016, నవంబరు సంచికతో పాతికేళ్ల ప్రస్థానం పూర్తవుతుంది.
ఈ పాతికేళ్ల ప్రయాణంలో 'రచన' సజావుగా నడక నేర్చిందా?
పాఠకుల అభిరుచులకి తగినట్లుగా రూపాంతరం చెందిందా?
కేవలం స్వీయాభిరుచులకే పరిమితమైందా?
రచయితలపట్ల, చందాదారులపట్ల, శ్రేయోభిలాషులపట్ల సజావుగా మెలగగలిగిందా?
నూతన రచయితలను ప్రోత్సహించే క్రమంలో ప్రమాణాలకు తిలోదకాలిచ్చిందా?
1995లో ఒక పాఠకుడన్నట్లు పాత పత్రికల నుంచి పునర్ముద్రణలు ఎక్కువైనాయా?
అనేకమంది సాహితీ స్మరణీయుల సంస్మరణ సంచికల ప్రచురణ సబబు కాదా?
'రచన' 25వ సంవత్సరంలో ప్రవేశించినప్పటినుంచీ
మా మదిని తొలుస్తున్న ప్రశ్నలలో ఇవి కొన్ని మాత్రమే!
వీటికి సమాధానాలు మాకు మేము చెప్పుకోవడం కంటే
రచనాభిమానుల నుంచి జవాబులు పొందడమే ఉచితమన్నది మా అభిప్రాయం!
మరి మీరేమంటారో వినాలని ఉంది!

- సంపాదకుడు

## బాపుగారితో కాసేపు.... - జ్ఞాం

నమః

1. ఫస్ట్ మీరు ఇలస్ట్రేటర్ (బాల) కదా? కార్టూనింగ్ పట్ల ఇంట్రస్టు ఎలా కలిగింది?

1. చిన్నప్పుడు మాయమ్మ ఓ రోజు కేకలేసింది బొమ్మలు వేస్తుంటే చూసి - 'ఏంచేస్తున్నావురా బాబూ' అని అడిగింది. 'బొమ్మలు గీస్తున్నానమ్మా' అన్నా. 'దానిబదులు కార్టూన్లు వెయ్యొచ్చుగా' అంది అమ్మ. 'సరేనమ్మా' అని ఇంట్లో కొన్ని కార్టూన్లు మొదలెట్టా. అదే కార్టూనింగ్ పట్ల నా ఇష్టం ఇంటరెస్టు.

2. మీ ఫస్ట్ కార్టూన్...? అఉఇడియా జ్ఞాపకం చేసుకుని వేసిస్తారా?

2. బాల పత్రికలో

తెలుగుకి –

తెలుగతనంకి


3. కార్టూన్‌కి అయిడియానా? బొమ్మ అందంగా వుండటమా? ఏది మీరు ప్రిఫర్ చేస్తారు?

3. రెండూనూ

4. మీరు ఓసారి వేసిన కార్టూన్ మళ్లీ డ్రా చేస్తారు గదా! అందుకు కారణం 'బొమ్మ'ని ఇంప్రువ్ చేద్దామనా...?

4. మరో కొత్త ఐడియా తట్టక



*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020